www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 8 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1,బుధవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 8 | Rangareddy | Editor : Yela Purushotham | 1,Wednesday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నూతనంగా ఎన్నిక అయిన పంచాయతి వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమలో నర్సప్పగూడ గ్రామపంచాయతీ 8వ వార్డ్ నెంబర్




షాద్ నగర్ మర్చి 31(నగర నిజం ): నందిగామ మండల కేంద్రంలో శిక్షణ బృందంలో వార్డ్ నెంబర్ మెండె కృష్ణ యాదవ్ గ్రామ పంచాయతీ వ్యవస్థలో (వార్డు సభ్యుడు) అత్యంత కీలకమైన మరియు పునాది వంటి పాత్ర పోషిస్తారు. గ్రామ సభ ద్వారా ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉంటూ, వికేంద్రీకృత ప్రజాస్వామ్యానికి వీరు మూలస్తంభాలు. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు పట్టుకొమ్మలాంటివి అని మాట్లాడుతూ. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లో పేర్కొన్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలను వివరించారు. గ్రామ పంచాయతీల పరిపాలన, గ్రామసభలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు, వనమహోత్సవం,జనన మరణాల నమోదు వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ పంచాయతీ సేవలు, సామాజిక తనిఖీలు, స్వయం సహాయక సంఘాల సమన్వయం, ఉపాధి హామీ పథకాల అమలుపై సూచనలు ఇచ్చారు.గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధ్యమని, ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని అధికారులు సూచించారు.

## బుల్కాపూర్‌లో అంగరంగ వైభవంగా మల్లన్న-బీరప్ప--కొండపోచమ్మ జాతర




హైదరాబాద్ , మార్చి 31 (నగర నిజం ప్రతినిధి): గుల్కాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ జాతర ఘనంగా కొనసాగుతూ భక్తిశ్రద్ధలతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తోంది. గ్రామ దేవతల పట్ల ఉన్న అపార భక్తిని ప్రతిబింబించే ఈ జాతరలో గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని పూజలు, మొక్కులు సమర్పిస్తున్నారు.గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ జాతరలో బోనాలు, పోతురాజుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ వేషధారణలో పోతురాజులు ఉత్సాహంగా చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. అదేవిధంగా ఒగ్గు కళాకారుల ప్రదర్శనలు జాతరకు మరింత శోభను తీసుకువచ్చాయి. వారి పాటలు, వాచకాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ భక్తులను ఆకట్టుకున్నాయి.జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు, గ్రామంలోని ప్రతి వీధి పండుగ వాతావరణంతో కళకళలాడింది. మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకుని దేవతలకు నైవేద్యాలు సమర్పించగా, యువత సంప్రదాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని జాతర సందడిని మరింత పెంచారు.ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ పెద్దలు పెద్దగుల్ల దేవా రామచంద్రయ్య, దేవా ఈశ్వరయ్య కీలక పాత్ర పోషించారు. అలాగే ఆలయ అధ్యక్షుడు బిక్షపతి, కార్యదర్శి ఏ. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, యువకులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, భద్రత వంటి ఏర్పాట్లు చేశారు.జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయి. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు, గ్రామానికి వచ్చిన అతిథులకు ప్రత్యేక ఆతిథ్యం అందిస్తున్నారు. సమీప గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి జాతరలో పాల్గొంటున్నారు.మొత్తానికి, గుల్కాపూర్‌లో జరుగుతున్న మల్లన్న--బీరప్ప--కొండపోచమ్మ జాతర గ్రామీణ సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ విజయవంతంగా కొనసాగుతోంది.




## హనుమాన్ జయంతి శోభాయాత్రను విజయవంతం చేయండి: బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పిలుపు





ఎల్బీనగర్, మార్చి 31 (నగర నిజం) ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించనున్న హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైతన్యపురి డివిజన్ ప్రజలందరికీ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శోభాయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో పాటు ఇతర మాజీ మంత్రులు కూడా హాజరుకానున్నారని తెలిపారు. గురువారం సాయంత్రం బి.ఎన్.రెడ్డి నగర్ నుంచి సాహెబ్ నగర్ వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎల్‌బి నగర్, చైతన్యపురి డివిజన్ ప్రజలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## ఏప్రిల్ 2 నుండి గ్రామ, వార్డు సభలు సమర్థవంతంగా నిర్వహించాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**




రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 31 ( నగరనిజం ) : ఏప్రిల్, 2 నుండి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు సమార్ధవంతంగా నిర్వహించాలని, పాఠశాల/పంచాయతీభవన్/బహిరంగ ప్రదేశం/ ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని, గ్రామ వార్డు సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మీల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, గ్రామ సభలలో సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల సభ్యులు యువత రైతులు మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, సిపిఓ సౌమ్య, సంక్షేమ శాఖల అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషు రామ్, పద్మావతి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మత్సశాఖ అధికారి పూర్ణిమ, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల భద్రతకు ముందడుగు.. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్‌కు స్వాగతం

**బీజేపీ యువ నాయకులు, (అడ్వకేట్) బంగారు శశి కుమార్"**



ఎల్బీనగర్, మార్చి 31 (నగర నిజం):తెలంగాణలో న్యాయవాదుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎంతో కాలంగా న్యాయవాదులు ఎదురుచూస్తున్న "తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్" ను 'మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు' సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా "బీజేపీ యువ నాయకులు, (అడ్వకేట్) బంగారు శశి కుమార్" మాట్లాడుతూ ఈ బిల్లును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులు తమ రక్షణ కోసం ఎన్నో ఏళ్ళుగా ప్రత్యేక చట్టం కోరుతున్నప్పటికీ, గత ప్రభుత్వం దానిపై తగిన దృష్టి పెట్టలేదని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ చట్టం అమల్లోకి వస్తే, న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా నిబంధనలు అమలు అవుతాయని చెప్పారు. విధుల్లో ఉన్న న్యాయవాదులకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం, వారి సంక్షేమాన్ని కాపాడటం ఈ బిల్లుకు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది.

నగరనిజం
1 బుధవారం,ఏప్రిల్,2026

# చారీనగర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు**

**మృతదేహం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు**





రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని చారీ నగర్ వద్ద గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ ఆర్జిఐఏ పోలీసులు ప్రకటించారు. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడం వల్ల ఏదైనా అనారోగ్య సమస్యలతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇంద్రసేనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం నాడు శంషాబాద్ పరిధిలోని చారీ నగర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం (35) పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు.... ఘటనా స్థలం వద్ద ఆధారాలు సేకరించారు. అయితే మృతుడు ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదని, దీనిని బట్టి చూస్తే ఏదైనా అనారోగ్య సమస్యతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు. మృతుడి వయస్సు 35-40 మధ్యన ఉంటుందని, ఒంటిపై బ్లాక్ ప్యాంటు, వైట్ బ్లూ గళ్ళ కలర్ షర్టు ధరించి ఉన్నాడని ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మృతుడికి సంబంధించి ఎవరైనా బంధువులు ఉంటే శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ లో 9652808956 (హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ) ను సంప్రదించాలని ఆయన సూచించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ సంజీవ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇంద్రసేనారెడ్డి ప్రకటించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి


**ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలి**

**ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పాలు రాగి జావా అందజేత**


**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలు**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 నగర నిజం :ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ, వార్డు సభలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి ,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి.ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారుప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

మొదట ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి , జాడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,జిల్లా పంచాయతి అధికారి జయసుధ, ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్సు అనంతరము అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ, వార్డు సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలనీ, ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చదివి వినిపించడం ,.ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ అన్నారు..ప్రస్తుతం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటుగా కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పథకం వంటి వాటి గురించి గ్రామ సభల్లో ప్రస్తావించాలని అధికారులకు ఆదేశించారు.

# వికారాబాద్ జిల్లా బీఎస్పీ అధ్యక్షులుగా దండు వెంకట్

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్**

**రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 నగర నిజం :బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దండు వెంకట్ నియామకం జరిగింది. ఈ నియామకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రక్రియలో జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దండు వెంకట్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా ఇంచార్జి సయ్యద్ అమీర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, బహుజన వర్గాల హక్కుల సాధనలో ముందుండి పోరాటం చేస్తానని వెంకట్ పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసి, కార్యకర్తలతో కలసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.ఈ నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, దండు వెంకట్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హనుమాన్ జయంతి ర్యాలీకి హరీష్ రావుకు ఆహ్వానం

**హయత్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,**





ఎల్బీనగర్, మార్చి 31 (నగర నిజం) హయత్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో కలిసి తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హనుమాన్ జయంతి ర్యాలీకి ఆహ్వానించారు. ఏప్రిల్ 2న గురువారం సాయంత్రం బి.ఎన్.రెడ్డి నగర్ చౌరస్తా వద్ద ప్రారంభమయ్యే ఈ ర్యాలీని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు, ఉద్యమకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు తాగిన కోతుల్లా.... బైకులపై విన్యాసాలు

**అత్తాపూర్ లో బైకు విన్యాసాలతో రెచ్చిపోయిన పోకిరీలు**

**నిందితుల ఆట కట్టించిన అత్తాపూర్ పోలీసులు**

**నలుగురు యువకుల అరెస్ట్, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు**





రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):ఒకవైపు ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించడానికి ట్రాఫిక్ పోలీసులు అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో చెమటోడుస్తుంటే మరోవైపు పోకిరీలు రెచ్చిపోతున్నారు. బైకులు తీసుకొని రోడ్లపై వాలిపోతున్న కొందరు యువకులు.... కల్లు తాగిన కోతుల్లా బైకులపై విన్యాసాలు చేస్తూ ప్రయాణికులను హడలెత్తిస్తున్నారు. తాజాగా పోలీసుల కళ్ళ ఎదుటి బైకులపై భయంకరమైన విన్యాసాలు చేస్తూ ప్రయాణికుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆకతాయిల ఆట కట్టించారు పోలీసులు. నలుగురు ఆకతాయిలను అరెస్టు చేసిన అత్తాపూర్ పోలీసులు.... పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని శ్రీకృష్ణ జన్మస్థానానికి తరలించారు. కలకలం రేపిన ఈ ఘటనరాజేంద్రనగర్ లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది.అత్తాపూర్ పోలీసుల కథనం ప్రకారం యువకుల బైక్ విన్యాసాల ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ లోని న్యూ అల్లాపూర్ బోరబండ ప్రాంతానికి చెందిన అమేర్ బాబా (21), సుభాష్ చంద్రబోస్ నగర్ న్యూ హఫీజ్ పేట్, మియాపూర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అశ్వాక్ (19), బీఎస్ మక్తా బేగంపేట ప్రాంతానికి చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ (26), ఖైరతాబాద్ ముక్తా ప్రాంతానికి చెందిన మహమ్మద్ నషిత్ ( 20) నలుగురు స్నేహితులు. అయితే సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బైకులపై బయలుదేరిన ఈ నలుగురు ఆకతాయిలు.... అత్తాపూర్ వద్ద బైకు (టీఎస్ 09, ఎఫ్ ఎల్ 1262) హోండా డియో పై ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ ప్రయాణికులను బెంబేలెత్తించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అత్తాపూర్ పోలీసులు.... వారిని వారించడానికి ఎంత ప్రయత్నించినా లెక్క చేయలేదు. కల్లు తాగిన కోతుల రెచ్చిపోతూ బైకులపై భయంకరమైన విన్యాసాలు చేస్తూ రెచ్చిపోయారు. ఇద్దరు యువకులు బైక్ పై కూర్చొని విన్యాసాలు చేస్తుండగా.... వారిని ఫాలో చేస్తున్న మరో ఇద్దరు యువకులు ఈ విన్యాసాలను తమ మొబైల్ ఫోన్ల లో చిత్రీకరించారు. ఆకతాయిలా పిచ్చి చేష్టలను చూసి తోటి ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో అలర్ట్ అయిన అత్తాపూర్ పోలీసులు.... యువకులను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన అత్తాపూర్ పోలీసులు.... వారిని జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించారు.

# బైకులపై విన్యాసాలు చేస్తే తాట తీస్తాం - రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

**అత్తాపూర్ లో బైక్ విన్యాసాలు చేస్తూ పట్టుబడ్డ యువకులకు క్లాస్ తీసుకున్న డీసీపీ శ్రీనివాస్**

**మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరిక**

**యువకులను వెంటాడి పట్టుకున్న అత్తాపూర్ పోలీసులను అభినందించిన డీసీపీ**



ద

రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలపై విన్యాసాలు చేసే వారి తాట తీస్తామని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. విన్యాసాలు చేస్తూ తోటి ప్రయాణికులను ప్రమాదాల్లోకి నెట్టేయడమే కాకుండా వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా చర్యలు తప్పవని డీసీపీ శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు.రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు యువకులు బైకులపై ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ పట్టుపడ్డ నలుగురు యువకులకు డీసీపీ శ్రీనివాస్ మంగళవారం నాడు క్లాస్ తీసుకున్నారు. యువకుల గత చరిత్రపై ఆరా తీసిన డీసీపీ శ్రీనివాస్..... బైకులపై విన్యాసాలు ఎందుకు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. చిన్న వయసులో బైకులపై విన్యాసాలు చేస్తూ తోటి ప్రయాణికులను ప్రమాదాలకు గురి చేయడం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు బైకులపై ప్రమాదకర విన్యాసాలు చేస్తూ తప్పించుకొని పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితులను వెంటాడు పట్టుకున్న అత్తాపూర్ పోలీసులను డీసీపీ శ్రీనివాస్ అభినందించారు. మరోవైపు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బైకులపై విన్యాసాలు చేసే వారు ఎంతటి వారైనా సరే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# కాటా.. బట్టేబాజ్ మాటలు బంద్ చేయి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్

**హరీష్ రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదు**

**పదవులు, టికెట్లు అమ్ముకున్న నీచ చరిత్ర నీది**

**ఒక్క గజం కబ్జా నిరూపించినా ఏ శిక్షకైనా సిద్ధం**

**సొంత కుటుంబానికే న్యాయం చేయని నువ్వా మాకు చెప్పేది?**



నగర నిజం పటాన్‌చెరు, మార్చి 31 సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి హరీష్ రావు పైన, తన పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాటా శ్రీనివాస్ గౌడ్ తీరుపై నిప్పులు చెరిగారు.మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే చెంప చెళ్లుమనిపించారు.పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పినా కాటా తీరులో మార్పు రాలేదని మహిపాల్ రెడ్డి విమర్శించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి, మూడుసార్లు ప్రజల మద్దతుతో గెలిచిన తనపై విమర్శలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

### వసూళ్ల పర్వం - అక్రమ కేసులు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే ప్రతి గ్రామంలో ఏజెంట్లను పెట్టుకుని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద కాటా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు.

### పదవుల విక్రయం:

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రూ. 40 లక్షలకు అమ్ముకున్నారని సొంత పార్టీ కార్యకర్తలే చెబుతున్నారని గుర్తు చేశారు.మంత్రి కూతురి పెళ్లి వసూళ్లు: జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురి పెళ్లి పేరుతో బిల్డర్లను బెదిరించి వసూళ్లు చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### అక్రమ మైనింగ్ కేసు:

మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకుని తన సోదరుడిపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టించారని, కోర్టు రీ-సర్వేకు ఆదేశించినా అధికారులు సర్వే చేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కబ్జా ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం పోచారం సర్వే నంబర్ 62లో తాము భూమి కబ్జా చేశామన్న ఆరోపణలు వట్టివేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆ భూమి 1974లోనే స్వాతంత్ర సమరయోధుల కోటాలో కేటాయించబడిందని, రికార్డులు చూడకుండా కాటా అవాస్తవాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "ఒక్క గజం భూమి కబ్జా చేసినట్టు నిరూపించినా నేను ఏ శిక్షకైనా సిద్ధమే" అని సవాల్ విసిరారు. 2001 నుండి రాజకీయాల్లో ఉన్న తాను సొంత ఆస్తులను అమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు.

### కుటుంబానికే న్యాయం చేయలేని వ్యక్తివి..

సొంత తల్లికి తిండి పెట్టకుండా, తోడబుట్టిన వారిని మోసం చేసి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగే చరిత్ర కాటాదని మహిపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. "కుటుంబ సభ్యులకే న్యాయం చేయలేని నువ్వు ప్రజలకు ఏం సేవ చేస్తావు?" అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అవాస్తవ ప్రచారాలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# వనపర్తి పట్టణంలో బచ్‌పన్ పాఠశాల ప్రారంభం

**చదువుతోపాటు సంస్కారం,మానవతా విలువలు నేర్పించాలి**

**24 నెలల్లో కేవలం విద్యా వ్యవస్థ బలోపేతం కోసమే రూ. 1000 కోట్లు**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 31 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : వనపర్తి పట్టణంలో మంగళవారం నాడు నూతనంగా ఏర్పాటుచేసిన "బచ్ పన్" పాఠశాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత ప్రాంతం మీద ఉన్న అభిమానంతో ఎంతో కొంత సేవ చేసుకోవాలన్న దృక్పథంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసిన మీ రాసీపల్లి శ్రీనివాసులు గారికి, ఆయన కుమారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ లాంటి అనేక వాటిపై దృష్టి సారించి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విద్యాసంస్థలు ఉండేలా చర్యలు చేపడుతుందని అన్నారు.ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఒక నూతన చట్టం తీసుకువచ్చారని, తల్లిదండ్రులను సరిగా చూసుకోలేని వ్యక్తుల జీతాల నుంచి 10 నుంచి 15 వేల రూపాయలను అందజేసే విధంగా చట్టం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పలువురు నిరుద్యోగులకు అందుకు సంబంధించిన బుక్ మెటీరియల్ ను పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.కార్యక్రమంలో డిఇఓ అబ్దుల్ గని, డిఐఈఓ అంజయ్య,వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ , వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్. క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఎంఈవోగా వెంకటయ్య కృషి, నిబద్ధత అభినందనీయం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 31 ::వికారాబాద్ జిల్లా తాండూర్ మండల ఎంఈవోగా సేవలందిస్తూ మంగళవారం రోజు పదవి విరమణ పొందిన వెంకటయ్య గారి ఆత్మీయ వీడ్కోలు సమావేశంలోఫఖఅ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వెంకటయ్య ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకాలం పాటు తాండూర్ ప్రాంతంలో విద్య అభివృద్ధికీ కృషి చేస్తూ ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం జరిగిందని, అదే విధంగా విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు...పదవి విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..





# మహిళల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 31 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దాదాపు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళా మణులందరికీ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం సురేష్ గారు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ-ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని తెలిపారు.బస్సు సర్వీసులు సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీతో సమన్వయం చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు.ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక నిరుపేద మహిళలకు ఎంతో లాభదాయకంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు గారు, మాజీ డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్, కర్ణం పురుషోత్తం, ప్రభాకర్ గౌడ్ తో పాటు పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పలువురు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాష్ట్ర కార్యవర్గంలో కార్పొరేటర్ తోకలకు స్థానం కల్పించిన బీజేపీ చీఫ్ రామచంద్రరావు**

**తోకల శ్రీనివాస్ రెడ్డికి పలువురు బీజేపీ నేతల అభినందనలు**



రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నేత తోకల శ్రీనివాస్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. తోకల శ్రీనివాస్ రెడ్డిని పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకుంటున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లికి చెందిన బీజేపీ సీనియర్ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం కార్పొరేటర్ గా కొనసాగుతున్నారు. పార్టీలో చురుకైన నేతగా ఎదిగిన తోకల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి రెండుసార్లు పోటీచేసి సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. పార్టీలో చురుకైన నేతగా కొనసాగుతున్న తోకల శ్రీనివాస్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ప్రకటించారు. అయితే పార్టీ అధిష్టానం తన పై ఉంచిన నమ్మకాన్ని ఏ మాత్రం మమ్ము చేయకుండా రాజేంద్రనగర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మరోవైపు తనకు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తోపాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి తోకల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

### తోకలకు పార్టీ నేతల అభినందనలు

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన తోకల శ్రీనివాస్ రెడ్డికి పలువురు ఆ పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.బీజేపీ సీనియర్ నేతలు మల్లేష్ యాదవ్, కొండ పరమేష్ గౌడ్,బాత్కు శ్రీనివాస్ యాదవ్, వంశీ యాదవ్ తదితర నేతలు తోకల శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

నగరనిజం

1 బుధవారం,ఏప్రిల్,2026

# వ్యవసాయ పద్ధతులను సాంకేతికతను వినియోగించుకుంటూ

**వ్యవసాయ రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలని**
**మహాత్మా జ్యోతిరావు పూలే మహిళ వ్యవసాయ డిగ్రీ కళాశాలలో**
**ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులకు పలు అంశాలపై సూచించిన**
**జిల్లా కలెక్టర్ :ఆదర్శ సురభి ,జిల్లా ఎస్పీ :సునీత రెడ్డి ఐపీఎస్**






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 31(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) : మంగళవారం నాడు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ రెసిడెన్షియల్ ప్రభుత్వ బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, పెద్దగూడెంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీతా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు ఎస్పీ వ్యవసాయ విద్యార్థులకు భవిష్యత్ అవకాశాలపై కీలక సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, సాంకేతికతను వినియోగించుకుంటూ వ్యవసాయ రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, వ్యవసాయ రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఉన్నత చదువులను చదవాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారు వ్యవసాయ రంగం చదువు నుంచి వచ్చిన వారే అని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో ఖర్చు చేస్తోందని కాబట్టి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి సమాజానికి మేలు చేసే విధంగా ఎదగాలని సూచించారు. వనపర్తి మహాత్మ జ్యోతిబాపూలే మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల నుంచి ఈ సంవత్సరం తొలి బ్యాచ్ పాస్ అవుట్ అవుతుండడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే బ్యాచుల విద్యార్థులకు మంచి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ డిగ్రీ కళాశాల కోసం ఇప్పటికే మంచి స్థలాన్ని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ కళాశాల భవన నిర్మాణ పనులు కూడా ఈ వారంలోనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషించి, వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మలచాలని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని రంగాల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పోలీసు శాఖకు ఎప్పుడు ఏది అడిగినా కాదనకుండా సహకరిస్తున్నారని, విద్యారంగానికి కూడా అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. వనపర్తి లో వ్యవసాయ డిగ్రీ కళాశాల కోసం కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి 40 ఎకరాలను కేటాయించేందుకు కృషి చేశారన్నారు. విద్య అనేది ఒక శక్తి అని ఒక లక్ష్యం పెట్టుకుని ఆకాశమే హద్దుగా అమ్మాయిలు చదువులో ముందుకెళ్లాలని సూచించారు. నిరంతరం చదువులో ముందుకెళ్లాలని కొత్త విశాలను నేర్చుకోవాలని సూచించారు. ఆడవాళ్లకు ఆర్థిక స్వాతంత్రం చాలా అవసరమని, దాని పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో మహిళలు సైబర్ ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడాలని, ఎటువంటి సందర్భం ఎదురైనా నో చెప్పడం అలవాటు చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీసు వ్యవస్థ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వ్యవసాయ విద్యలో ప్రతిభ చాటిన విద్యార్థులకు కలెక్టర్ మరియు ఎస్పీ ప్రశంసించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను కళాశాల ప్రిన్సిపల్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ఏప్రిల్ 2న అన్ని గ్రామాలు, మున్సిపాలిటీ వార్డుల్లో నిర్వహించే సభలకు విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమావేశంలో పలు అంశాలపై సమావేశం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 31 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ భాగంగా విజయవంతం చేయాలని మంగళవారం నాడు గ్రామ సభలను సమయానుసారం నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు.ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ విధి విధానాలపై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వాట్లడుతూ గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, లబ్ధిదారుల వివరాలు గ్రామ సభలో చదివి వినిపించాలని, అదేవిధంగా కొత్తగా అమలు చేయబోయే పథకాలు అందరికీ ప్రమాద భీమా , పాఠశాలల్లో అల్పాహార పథకం, జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం వంటి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్ నుండి గ్రామ పంచాయతీలకు ఇచ్చిన గ్రాంట్స్ వాటిని ఖర్చు చేసిన పనుల వివరాలు సభలో వివరించాలని సూచించారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా చూడాల్సిన బాధ్యత కలెక్టర్ల పై ఉందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఏప్రిల్ 2 న గ్రామ, మున్సిపల్ సభలను పండగ వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులకు బాధ్యతలు అప్పగించి తగిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలను గ్రామ పంచాయతీలకు పంపించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి పై ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలు సైతం స్వీకరించడం జరుగుతుందన్నారు.గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు ప్రజలు అత్యధికంగా హాజరై తమ గ్రామ అభివృద్ధి పై అవగాహన ఏర్పరచుకోవడంతో పాటు తమ గ్రామ సమస్యలు ఉంటే చెప్పుకోవాలని కలెక్టర్ కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సి. ఈ. ఒ యాదయ్య, సి.పి.ఓ హరికృష్ణ, డి.పి.ఓ రఘునాథ్ రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తేనే పార్టీ ఎదుగుదల డా. కళ్యాణ్ నాయక్



వలిగొండ మార్చి31( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారథ్యంలో, ప్రశిక్షణ కన్వీనర్ లోడే లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్‌లో 24 గంటల శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పోచంపల్లి, వలిగొండ మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఏడు విభాగాలుగా పార్టీ సిద్ధాంతాలపై శిక్షణ ఇచ్చి, కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించేలా శిక్షకులు మార్గనిర్దేశం చేశారు.ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీలో ప్రతి కార్యకర్తకు ఎదిగే అవకాశాలు అపారం. కష్టపడి పనిచేస్తేనే పార్టీ బలోపేతం అవుతుంది" అని స్పష్టం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా స్థాయినాయకులు, మండల ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి -బాధలో ఉన్న కుటుంబాలకు అండగా కాంగ్రెస్ నేతలు



వలిగొండ మార్చ్31( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో జరిగిన విషాద ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. బోగారం మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం వేములకొండ గ్రామానికి చెందిన సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మృతి చెందగా, వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టసమయంలో నాయకులు ముందుండి సహాయం చేయడం గ్రామస్తులలో అభినందనీయంగా మారింది.ఈ కార్యక్రమంలో సామరాంరెడ్డి, అరూరు సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఎస్.కె రసూల్, ఆవుల స్వామి, వేముల అనిల్, బోగారం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ద్వారా వాకిటి అనంతరెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామాల్లో ఇలాంటి నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో వరుగంటి రామ్మోహన్ గౌడ్‌కు స్థానం

**మెదక్ జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం దక్కిన గౌరవం**

**నాయకులు, కార్యకర్తల నుంచి అభినందనల వెల్లువ**

మెదక్ బ్యూరో: నగర నిజం: , మార్చి 31:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో మెదక్ జిల్లాకు చెందిన వరుగంటి రామ్మోహన్ గౌడ్‌కు స్థానం దక్కడం విశేషంగా నిలిచింది. రాష్ట్ర కార్యవర్గంలో మెదక్ జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం లభించడం గమనార్హం.పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.వరుగంటి రామ్మోహన్ గౌడ్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం ఆదర్శంగా నిలిచిన సహాయం-మాజీ ఎంపీపీ



వలిగొండ మార్చి31( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లాఆరూరు గ్రామానికి చెందిన బోగారం మైసమ్మ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్ధన్ రెడ్డి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆయన, వెంటనే ఆర్థిక సాయం అందజేశారు. అలాగే చిట్టేడి దామోదర్ రెడ్డి కూడా ?5000 సహాయం చేసి తన సహృదయాన్ని చూపించారు.ఈ సందర్భంగా చిట్టేడి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ,"ఇలాంటి విషాద సమయంలో కుటుంబానికి తోడుగా నిలవడం మనందరి బాధ్యత. చిన్న సహాయం అయినా వారికి కొంత ధైర్యం ఇస్తుంది. గ్రామంలో ఎవరికైనా ఇలాంటి పరిస్థితి వస్తే అందరం కలసి ముందుకు రావాలి" అని అన్నారు.చిట్టేడి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,"బోగారం మైసమ్మ మరణం బాధాకరం. వారి కుటుంబానికి మన వంతు సహాయం చేయడం ద్వారా కొంత మద్దతు ఇవ్వాలనుకున్నాం. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు బండారు నరసింహారెడ్డి, చిట్టేడి రామచంద్రారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుచిలకమర్రి కనకాచారి, మాజీ ఎంపీటీసీలు బైకాని ముత్యాలు, పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, ఆరూరు మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, మాజీ స్కూల్ చైర్మన్ ఆవుల అంజయ్య, మాజీ పాలసొసైటీ చైర్మన్ జక్కిడి నర్సిరెడ్డి, కొయ్యగూర మధు, జినుకల ఉదేశ్, చిలకమర్రి లక్ష్మణ చారి, బోగారం యాదయ్య, బోగారం లక్ష్మయ్య తదితరులు పాల్గొని మృతురాలికి శ్రద్ధాంజలి ఘటించారు.గ్రామ ప్రజలు కూడా ఈ సహాయాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఉప్పల్ భవ్యాస్ కిచెన్ లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ హోమ్లీ ఫుడ్




ఉప్పల్/నగర నిజం : ఉప్పల్ లోని ఆర్టీవో ఆఫీస్, 850 పిల్లర్ నెంబర్, భారత్ పెట్రోల్ బంక్ వెనుకాల కే.బి.కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు కే.భరత్, కే.జయ వైష్ణవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవ్యాస్ కిచెన్ లో రుచికరమైన హోమ్లీ, అతంటిక్ వంటకాలు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మణరావు మాట్లాడుతూ మావద్ద సరికొత్త రుచితో అన్ని రకాలైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఐటమ్స్ లభిస్తాయని అన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ బిర్యానీలు, బగారా, పులావ్స్, మీల్స్, ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ ఎంతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో అందుబాటు ధరల్లో ఎంతో హైజానిక్ గా హోమ్లీ ఫుడ్ మాదిరిగా రుచికరంగా లభిస్తున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ తమ వంటకాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. మాకు విశేషమైన ప్రజా ఆదరణ ఉందని వచ్చిన కస్టమర్లు మళ్లీమళ్లీ వస్తారని అలాంటి రుచి మా వద్ద ఉంటుందని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మా కిచెన్ ఓపెన్ ఉంటుందని అన్నారు. ఇక్కడ వేసవి కాలంలో వేడిని తట్టుకునే విధంగా ఇక్కడ ఏసీ మాదిరిగా చల్లని వాతావరణాన్ని అనుభవించేలా ఏర్పాటు చేశామని అన్నారు. రాత్రిపూట స్విగ్గి, జొమాటో లో కూడా తమ ఫుడ్ ఆర్డర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ఎక్కడికైనా తాము క్యాటరింగ్ చేస్తామని తెలిపారు. ఒక్కసారి మా భవ్యాస్ కిచెన్ కు రండి మా వంటకాలను ఆస్వాదించండని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 8185901821 సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ ఫుడ్ చాలా టేస్టీగా ఉంటుందని ప్రతి ఐటమ్ కూడా అదరగొట్టే విధంగా ఉంటుందని భవ్యాస్ కిచెన్ కు రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ం




# న్యాయవాదుల రక్షణ చట్టం ప్రవేశపెట్టడంతో సంబరాలు

**"హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మాజీ జాయింట్ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది బర్క రాజేష్"**



హైదరాబాద్, 31 మార్చి (నగర నిజం) : ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల కల నెరవేరిందని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మాజీ జాయింట్ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది బర్క రాజేష్ తెలిపారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని తెలంగాణ న్యాయవాదులు దీర్ఘకాలంగా చేసిన పోరాటం ఫలించిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "న్యాయవాదుల రక్షణ చట్టం 2026"ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి న్యాయవాదుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కోసం దాదాపు 15 నెలలకు పైగా న్యాయవాదులు ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. గత పదేళ్లలో పలువురు న్యాయవాదులపై దాడులు జరిగి, కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు గుర్తుచేశారు. ప్రతి దాడి ఘటన అనంతరం ధర్నాలు, నిరసనలు నిర్వహిస్తూ చట్టం కోసం పోరాటం కొనసాగించామని చెప్పారు.ఇప్పుడు అసెంబ్లీలో అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టానికి ఆమోదం లభించడంతో న్యాయవాదుల్లో ఆనందం వ్యక్తమవుతోందని బర్క రాజేష్ తెలిపారు.

# ప్రసన్నాంజనేయ దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు, హోమాలు

### ఏప్రిల్ 2న మహా అన్నదాన కార్యక్రమం




పెద్ద అంబర్పేట్, 31 మార్చి (నగర నిజం) : పెద్ద అంబర్పేట్ జాతీయ రహదారిపై ఉన్న జమ్మి చెట్టు ప్రసన్నాంజనేయ దేవాలయంలో ఇటుకల జగన్మోహన్ రెడ్డి, ఢిల్లీ రాంరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఏప్రిల్ 1న మరింత వైభవంగా ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 2న మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద అంబర్పేట్ కాలనీ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రోహిణి మహారాజి, మీరజ్ మహారాజి, అమన్, దిలీప్ శర్మ, ఉపేందర్ శర్మతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం




లాలాపేట, 31 మార్చి (నగర నిజం) : శాంతినగర్ చౌరస్తాలో ఏప్రిల్ 5న నిర్వహించనున్న దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సమతా దివస్‌గా ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి పద్మారావు గౌడ్‌ను ఉత్సవ కమిటీ నాయకులు ఆహ్వానించారు.సోమవారం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదే విధంగా ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణ మాదిగను కూడా కలిసి కార్యక్రమానికి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు ముత్యాల గీతా దయాకర్, కుమార్ షాను, లక్ష్మీ ఆనంద్, కరుణాకర్, అనురుధ్, సతీష్, సాండీ తదితరులు పాల్గొన్నారు.

